తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం 07 ఏప్రిల్ 2026 | పేజీలు : 8





Follow :


# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

- ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండ కూడదు:కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- "ఈట్ రైట్" కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలి



**పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** జిల్లాలో సుమారు 12 వేల మంది విద్యార్థులు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువుతున్నందున, వారికి అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కేజీబీవీ, గురుకుల విద్యాసంస్థలు, ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆహార విషబాధ, వాంతులు, తాగునీటి సమస్యలు వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం చిన్న చిన్న విషయాలు



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా **మిగతా 9లో**



## ప్రజావాణికి 154 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనంసాక్షి)** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజవాణి కార్యక్రమం లో కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజవాణి లో 154 దరఖాస్తు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఆయా శాఖల కు సంబందించిన దరఖాస్తు లు సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

# పెద్దపల్లిలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

**దీర్ఘకాలిక వ్యాధులకు నిపుణులైన వైద్యులతో ఉచిత చికిత్స!**

- 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి
- ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 10న ప్రత్యేక వైద్య శిబిరం
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించు కోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆయుష్ వైద్యులతో కలిసి తన కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఏప్రిల్ 10, 2026 (శుక్రవారం) రోజున ఉదయం 6:30 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే రోజు ఉదయం 9:30 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని ఆయుష్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ శిబిరంలో నిష్ణాతులైన ఆయుర్వేద, హోమియో మరియు యునాని వైద్యులచే ఉచిత కన్సల్టేషన్ అందించబడుతుందని, అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయబడతాయని తెలిపారు.దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్ల వాతం, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ నొప్పి, చర్మ వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు, పైల్స్, ఫిస్టులా, స్త్రీల ఋతు సంబంధ వ్యాధులు, సంతాన సమస్యలు, బీపీ, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి చికిత్సలు అందించబడతాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ముఖ్యంగా పెద్దపల్లి పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ అందించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి (హెచ్ పి వి) వ్యాక్సినేషన్ అందించాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్.పి.వీ వ్యాక్సినేషన్ కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్.పి.వీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు హెచ్.పి.వీ టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించే అవకాశం ఉందని పేర్కొన్నారు.జిల్లాలోని పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, మంథని ఆసుపత్రి, సుల్తానాబాద్ సీహెచ్‌సీతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి రోజూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న, 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి ప్రవేశించిన బాలికలందరూ తమ తల్లిదండ్రులతో సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి తప్పనిసరిగా **మిగతా 9లో**

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాల రోడ్డులో గల బిజెపి కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించారు.స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి పెద్దపల్లి జిల్లా మన్ కి బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తదనంతరం మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ ఆరవ తేదీన ఆవిర్భవించిన బిజెపి పార్టీ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా రూపొందినన్నారు.భారతదేశ అభివృద్ధిలో బిజెపి పార్టీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాబోవు కాలంలో పెద్దపల్లి జిల్లాలో అన్ని శాసనసభ స్థానాలు బిజెపి కైవసం చేసుకుంటుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఆదిశగా బిజెపి నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,మున్సిపాలిటీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ గుజ్జేటి రాజమ్మ మృతి

**- పరామర్శించిన సర్పంచ్ దీకొండ భూమేష్**



**సుల్తానాబాద్, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** మండలంలోని ఐతు రాజు పల్లి మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుజేటి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.మృతురాలి కుటుంబాన్ని సర్పంచ్ దీకొండ భూమేష్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దీకొండ భూమేష్కు ఘన సన్మానం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** మండలంలోని ఐత్రాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ను ఆదివారం పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి పద్మశాలి ప్రజాప్రతినిధులందరినీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెతుకు సత్యం వలస నిలయ్య,మాజీ ఎంపీపీలు వాసాల రమేష్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సంఘం ఎన్నికలు: మద్దెల రాజేందర్ నామినేషన్ దాఖలు



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 6 ( జనం సాక్షి)** కరీంనగర్‌లో ఆటో కార్మిక సంఘం ఎన్నికల వేడి ప్రారంభమైంది. తాజా మాజీ అధ్యక్షుడు మద్దెల రాజేందర్ ఈనెల 19న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధ్యక్ష పదవికి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ, గత మూడేళ్లుగా ఆటో కార్మిక సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని తెలిపారు. మళ్లీ ఆటో సోదరులు ఆశీర్వదిస్తే సంఘం అభివృద్ధికి మరింతగా పనిచేస్తానని చెప్పారు. తన అధ్యక్ష పదవీకాలంలో డ్రైవర్లకు ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు వెల్లడించారు.అలాగే, మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు సంఘం తరఫున ఆర్థిక సహాయం అందించామని, ప్రభుత్వ దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించామని వివరించారు. రాబోయే కాలంలో సంఘానికి సొంత భవనం నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.సంఘ అభివృద్ధిని చూసి కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఆటో మిత్రులు వాస్తవాలను తెలుసుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గత పరిస్థితులతో పోలిస్తే సంఘం ఎంతో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. నామినేషన్‌కు ముందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారిగా కొత్తకొండ రాజు, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ లింగమూర్తి, కార్యవర్గ సభ్యుడిగా కాల్వ మధుబాబు కూడా నామినేషన్ దాఖలు చేశారు.

## అక్రమ మొరం తవ్వకాలపై సీసీఎస్ మెరుపుదాడి

### వాహనాలు స్వాధీనం ఎస్ హెచ్ఓకి అప్పగింత

### పోలీస్ కమీషనర్ వెల్లడి



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 06:(జనం సాక్షి )**అక్రమ మొరం తవ్వకాలు చేపడుతున్నారని పక్కా సమాచారంతో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సీసీఎస్ సిబ్బంది అక్రమ మొరం తవ్వకాలపై పక్కా సమాచారంతో మెరుపుదాడి నిర్వహించారు.నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న 3 టిప్పర్లు, 2 జెసిబి యంత్రాలు,1 ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

## నందిపేటలో బాజపా 47వ ఆవిర్భావ దినోత్సవం



**నందిపేట్ ఏప్రిల్ 6: (జనం సాక్షి )** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్ర అంబేద్కర్ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షులు పటేళ్ల రాజు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల భారతీయ జనతా పార్టీ శ్రేణులు పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పటేళ్ల రాజు మాట్లాడుతూ.,.. భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని, క్షేత్రస్థాయిలో గల సామాన్య కార్యకర్తే పార్టీకి ముఖ్య బలమని, కార్యకర్తల నుండి అధినాయకుల వరకు నర నరాన దేశభక్తి కలదని, దేశం మొత్తం కాషాయమయం అయ్యేంతవరకు ప్రతి కార్యకర్త శ్రమిస్తాడని కొనియాడారు. పార్టీ అభివృద్ధి కొరకు అధినాయకుల ఆజ్ఞలను పాటిస్తూ ప్రజలకు చేరువౌతామని అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాగ సురేష్, సీనియర్ నాయకులు పెయింటర్ రాజు, వార్డు మెంబర్ కస్తూరి గంగాధర్, రవీందర్, మండల ఉపాధ్యక్షులు గాదె రవి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గంధం గంగాధర్, ఎస్టి మోర్చా అధ్యక్షులు మాంతం మల్లయ్య, గంగాధర్ గౌడ్, నరేందర్, నాగుల భోజన్న కొందపురం భోజన్న, నాళేశ్వర్ గంగన్న, శ్రీనివాస్ గౌడ్, మంద దేవన్న, రమేష్, గాండ్ల నర్సాగౌడ్, సాగర్, మీసేవ జనార్ధన్, చింత శ్రీనివాస్, హరీష్ గౌడ్, అనిల్, ఎర్రం లింగం,ముత్యం, రతన్, సుధాకర్, శ్రీను, శ్రీకాంత్, నారాయణ, రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్‌కు భూమి పూజ చేసిన నాయకులు



**ముత్తారం ఏప్రిల్ 06(జనంసాక్షి )**ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శత్రాజ్ పల్లె గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ముత్తారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం భూమి పూజ చేశారు.శత్రాజ్ పల్లె గ్రామ ప్రజల తోపాటు మానేరు ప్రవహిత రైతులక కరెంట్ సమస్యను తీర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో నాలుగు కోట్ల రూపాయలతో నూతన విద్యుత్ 11/33 కే.వి. ఉప కేంద్రం నిర్మాణానికి స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్ ఆధ్వర్యంలో మాజీ జడ్పిటిసిలు నాగినేని జగన్ మోహన్ రావు,చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి కలసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు కూలీలకు మంచి చేసే ప్రభుత్వమని అన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు లో వోల్టేజ్ సమస్యతో పంటలు ఎండిపోతున్నాయని తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే సమస్యను పరిష్కరించడానికి చర్యలు చెప్పడం జరిగిందని అన్నారు..గత ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి మేలు చేయకపోగా రైతులకు ద్రోహం చేసిన ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు.వచ్చే సంవత్సరంలో విద్యుత్ ఉపకేంద్రం పనులు పూర్తిచేసి రైతులకు విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చంద్రమౌళి,ఏఎంసి మద్దెల రాజయ్య,ఏఎంసి డైరెక్టర్ బచ్చంరావు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్,మాజీ పిఏసిఎస్ మాజీ చైర్మన్ యాదగిరి రావు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,గ్రామశాఖ అధ్యక్షుడు బోడ బాపు, యూత్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కారుపకాల శ్రీకాంత్,వార్డు సభ్యుడు ముంజం అంజయ్య, సీనియర్ నాయకులు తూటి రఫీ,పీక శంకర్,తాటిపాముల శంకర్,వీర చారి,ముంజం మల్లయ్య,గట్టయ్య,మల్లయ్య,రాజయ్య, సంతోష్, రమేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు ,

## జూదం ఆడుతున్న స్థావరంపై పోలీసుల మెరుపు దాడి 9 మంది అరెస్ట్

### 26,770 రూపాయలు 8 వాహనాల 9 మొబైల్ స్వాధీనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి కల్కి నగర్ కాలనీలో జూదం స్థావరంపై పోలీసుల సోమవారం మెరుపు దాడి నిర్వహించి 9 మందిని అరెస్ట్ చేసి 26,770 నగదు, 8 వాహనాలు, 9 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం మోపుతారని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర. వెల్లడించారు.జూదం అనేది కేవలం ఒక ఆట కాదు, అది జీవితాలను చిన్నాభిన్నం చేసే ఒక మహమ్మారి. క్షణికమైన ఆశతో, కష్టపడకుండా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో జూదం వైపు అడుగులు వేసే వారు తమ బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. ఒక్క రూపాయి గెలిస్తే వంద రూపాయిలు పోగొట్టుకునే ఈ వ్యసనం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని. సమాజంలో గౌరవాన్ని కోల్పోవడమే కాకుండా, మానసిక ప్రశాంతతను, ఆర్థిక స్థిరత్వాన్ని జూదం దూరం చేస్తుందని,ముఖ్యంగా యువత ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, కష్టార్జితాన్ని నమ్ముకున్నప్పుడే గౌరవప్రదమైన మరియు సుఖమయమైన జీవితం సాధ్యమవుతుంది. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు దేవునిపల్లి పోలీసులు జూదరులపై ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కల్కి నగర్ ప్రాంతంలో సాగుతున్న జూదం స్థావరంపై స్పెషల్ టీమ్ మరియు దేవునిపల్లి పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో జూదం ఆడుతున్న 9 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో నిందితుల నుండి భారీగా నగదు మరియు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 26,770 నగదుతో పాటు, 9 మొబైల్ ఫోన్లు, 6 స్కూటీలు మరియు 2 కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులందరినీ దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో ఏ రూపంలోనైనా సరే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. జూదం, పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక పనులు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీయడమే కాకుండా సామాజిక అశాంతికి కారణమవుతున్నాయని జిల్లా ఎస్పీ అన్నారు.ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో తప్పుదారులను ఎంచుకుని తమ విలువైన భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, కష్టపడకుండా ఏదీ సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.అక్రమ కార్యకలాపాలపై.పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచి ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా మానేరు వాగు నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**ఎస్ఐ ఆవుల తిరుపతి**



**వీణవంక ఏప్రిల్ 6 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని చల్లూర్, పోతిరెడ్డిపల్లి,మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 2 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.వీణవంక మండలంలోని చల్లూర్,పోతిరెడ్డిపల్లి,మానేరు వాగు నుండి సోమవారం ఉదయం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్‌ను ఆపి ఇసుక తరలింపునకు ప్రభుత్వ అనుమతి పత్రాలు అడిగాగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా 2 ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను తరలిస్తుండటంతో ఇట్టి ట్రాక్టర్లను పట్టుకుని స్థానిక పోల?సస్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తున ట్రాక్టర్లను,ట్రాక్టర్ల యజమానులపై చల్లూరు గ్రామానికి చెందిన కుంచం మహేష్,ట్రాక్టర్ నంబంYAP 22 AR 3112,పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె అనిల్ ట్రాక్టర్ నెంబర్ 02 FD 3205 కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ వీణవంక మండలంలోఅక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే అట్టి ట్రాక్టర్ల యజమానులపై చట్టరీత్యా చర్య తీసుకుంటానని వారన్నారు.ఎవరైనా ఎంతటి వారైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి ట్రాక్టర్ల సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతానని వారు తెలిపారు.వారి వెంట పోలీస్ సిబ్బంది ఏ ఎస్ఐ వెంకట్ రెడ్డి,బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ వంతమైన జాబ్ మేళా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనం సాక్షి)**సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ ఫార్మా మరియు ఎస్ సి ఐ జి హెచ్ ఎ టెక్నాలజీస్ హైదరాబాద్ కంపెనీలు జాబు మేళా నిర్వహించడం జరిగినది ఇట్టి జాబ్ మేళాకు అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారయ్యారు. వారికి రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించారు. సుమారుగా 50 మంది అభ్యర్థులు ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీకి ఎంపిక కావడం జరిగినది. మరియు ఐటిఐ అభ్యర్థులు నలుగురు ఎంపిక కావడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, కళాశాల ప్రిన్సిపల్ జయ కుమారి, ఐటీ అసోసియేట్ జిల్లా కలెక్టరేట్ శ్రీకాంత్ ఎంఎస్ఎన్ ఫార్మా హెచ్ ఆర్ సీతారాం, శిరీష, రవి మరియు కళాశాల సిబ్బంది సంతోష్ రెడ్డి, సాయినాథ్, ప్రవీణ, యోగిత, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం ఎంపిక చేయబడిన అభ్యర్థులకు ఉద్యోగ శిక్షణతో పాటు టి ఐ ఎస్ ఎస్ వారి సౌజన్యంతో డిగ్రీ విద్యను అందిస్తామని తెలియజేశారు. మరియు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని తెలియజేశారు శ్రీకాంత్ ఎంపీసీ చదివి ఈపీసెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత ఇంజనీరింగ్ విద్యా హాస్టల్ వసతి కల్పిస్తామని మరియు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి లో నిర్వహిస్తామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తు కార్యక్రమాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తమ కళాశాల ముందంజలో ఉంటుందని మరియు విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పైన శిక్షణ ఇస్తామని డిజిటల్ బోధనచే స్తామని తెలియజేశారు జిల్లా నోడల్ అధికారి సలాం ధన్యవాదాలు తెలియజేస్తూ అభ్యర్థులు మంచి నైపుణ్యాలను నేర్చుకోవాలని ఉద్యోగాలు సంపాదించాలని వారికి స్ఫూర్తి నింపారు.

# ఆర్ జీ.1లో ప్రథమ చికిత్సపై అవగాహన



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి జిడికె 1 అండ్ 3 ఇంక్లైన్ గనిలో, జీఎం. సేఫ్టీ కార్పొరేట్ ఆదేశానుసారం ఆర్జీ.1 జీఎం.డి లలిత్ కుమార్ ఆద్వర్యం లో జిడికే 1 అండ్ 3 ఇంక్లైన్లో ఇంటర్ ఏరియా ప్రథమ చికిత్స పై పోటీలు, ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఇందులో భాగంగా ప్రథమ చికిత్స లో ముఖ్యమైన సిపిఆర్, ఫ్రాక్చర్, గాయపడినవారికి చికిత్స చేయడం మరియు గాయపడినవారిని అంబులెన్స్ లో సకాలం లో ప్రథమ చికిత్స చేసి హాస్పిటల్ కి రవాణా చేయడం వంటి విషయాలపై ప్రదర్శన చేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు చేయడం అవాలన కార్మికుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. గని లోపల పని చేసే ప్రతి కార్మికుడికి ప్రథమ చికిత్సపై కనీస అవగాహన కలుగుతుంది. సింగరేణి సంస్థలో గని కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ప్రమాదాలు జరిగినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందేలోపు ప్రాణాపాయం నుండి తోటి కార్మికుడిని ఎలా కాపాడుకోవాలో ప్రథమ చికిత్సపై శిక్షణ ఇవ్వడమే ఈ పోటీల ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రథమ చికిత్స తనిఖీ బృందం యస్. సాయి ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్, కన్వీనర్, డాక్టర్ కె.ఉదయ్ కుమార్, మెడికల్ ఆఫీసర్, కో కన్వీనర్ జి.మధుబాబు, హెడ్ ఓవర్ మన్, మెంబర్ తో పాటు ఏజెంట్ ఎల్ రమేష్, గని మేనేజర్ సుధీర్ జక్కుల్ వార్, రక్షణ అధికారి ఎన్. శ్రీను, పిట్ సెక్రెటరీ ఎం.శ్రీనివాస్ , గని ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**మంథని, ( జనంసాక్షి ) :** బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం పురష్క రించుకుని సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీజేపీ జెండాను ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్ ఆవిష్కరిం చారు. ఈ సందర్బంగా మాట్లా డుతూ.. బీజేపీ పార్టీ ఆవిర్భావం అంచేలాంచెలుగా ఎదిగిన తీరు గురించి వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ గ్రామీణ ప్రాంత అభివృద్ధి - ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. రానున్న కాలంలో కేంద్రంలో మరోమారు అధికారంలోకి వస్తుందని అలాగే రాష్ట్రంలో కూడా బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా స్వీట్లు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపెల్లి అజయ్, పంతకాని విశ్వతేజ, మల్లారపు అరుణ్ కుమార్, రమేష్ బాబు, కొమ్ము శ్రీనివాస్, జంగపెల్లి సారయ్య, పెద్దపల్లి శ్యామ్ సుందర్, బర్ల సదయ్య, కొమ్ము శ్రీనివాస్, మట్ట మల్లేష్, సంపత్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలంతా వ్యతిరేకిస్తున్న డంప్ యార్డు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి



**హుజురాబాద్, ఏప్రిల్ 6 (జనం సాక్షి ) :**ప్రజలు నమ్మి ఓటేసి గెలిపించిన ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై దెబ్బతీయాలని చూడటం సరికాదని, ప్రజలపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రాంత ప్రజలంతా వ్యతిరేకిస్తున్న డంప్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని 30వ వార్డు బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతిరెడ్డి డిమాండ్ చేశారు. సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్షం నాయకులు చేపట్టిన నిరసన దీక్షలో తమ వార్డు నుంచి సుమారు 50 మంది మహిళలతో కలిసి ప్రభావతిరెడ్డి పాల్గొన్నారు. డంప్ యార్డుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దీక్షా శిబిరం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభావతిరెడ్డి మాట్లాడుతూ...ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా నివాస ప్రాంతాలు, వ్యవసాయ భూముల సమీపంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇతర జిల్లాల నుంచి చెత్తను తీసుకువచ్చిన ఈ ప్రాంతంలో కాల్చడం వల్ల దుర్వాసన, విష వాయువులు వెలువడే ప్రమాదముందని, ప్రజా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తను తరలించే వాహనాల వల్ల ఇబ్బందులు కలుగుతాయని, చెత్త గుట్టల వల్ల దోమలు, ఈగలు పెరిగి చర్మవ్యాధులు, అంటువ్యాధులు ప్రబలుతాయని అన్నారు. చిన్నపిల్లలు, వృద్ధుల ప్రాణాలపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయ భూముల దగ్గర డంపింగ్ యార్డు పెట్టడం వల్ల పంటలు పాడవుతున్నాయని, పశువులకు కూడా హాని కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల ఆవేదనను అర్ధం చేసుకొని ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళలందరం డంప్ యార్డు వ్యతిరేక ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డంప్ యార్డు వ్యతిరేక ఉద్యమ జేఏసీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, బండ శ్రీనివాస్, గుడిపాటి జయపాల్ రెడ్డి, పోలాడి రామారావు, హన్మంతరావు, రాజేశ్వర్ రావు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

## జెండా ఆవిష్కరించిన భూమయ్య



**గోదావరిఖని, జనంసాక్షి :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణకార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీమతి బల్మూరి వనిత, బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. 1980లో స్థాపించబడిన బీజేపీ నేటి రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదిగి దేశవ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని పొందిందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” అనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని వివరించారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నాయకులు పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ ,తడగొండ నర్సన్న, బి గోపాల్, రామగిరి నరేష్, వెల్తూరి రజిత - రాజయ్య,జనగామ సాగర్,ఇరుగురాల శివకుమార్, అంకరి భరత్,పాకాల నర్సింహ రెడ్డి,బియ్యాల మహేందర్,గోగుల రమేష్, అలకుంట మహేష్,కొట్టే నరేష్,సీతకారి గంగరాజు, మీస వికాస్, గణేష్,అంజి, ఆర్రోజు వంశీ, సంపూర్ణ, తీగుట్ల నవీన్,బాలసాని సత్తయ్య,మాడ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పర్యటించిన డిడిఎంఎస్



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం ఆర్జీ-1 పరిధిలోని గనుల్లో డీడీఎ ంఎస్ (ఎలక్ట్రికల్) కమలేష్ చౌదరి పర్యటించనున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్ సేఫ్టీ (డి డి ఎం ఎస్), దక్షిణ మధ్య మండలం (హైద రాబాద్) ఎలక్ట్రికల్ విభాగం ఉప సంచాలకులు (డి డి ఎం ఎస్ ఎలక్ట్రికల్) కమలేష్ చౌదరి, సింగరేణి రామగుండం ఏరియా-1 (ఆర్ జి.1) పరిధిలోని పలు గనులను సందర్శించనున్నారు.ఈ సందర్భంగా ఇల్లందు గెస్ట్ హౌజ్ కు వచ్చిన వీరికి ఆర్జీ.1 జియం డి.లలిత్ కుమార్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం తెలిపారు. ఈ నెల ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 9 వరకు నాలుగు రోజుల పాటు ఆయన ఈ ప్రాంతంలో సాధారణ తనిఖీలు (జనరల్ ఇన్స్పెక్షన్) నిర్వహించనున్నారు. కమలేష్ చౌదరి తన పర్యటనలో భాగంగా జీడీకే 2, 2ఏ గనులతో పాటు మరియు ఉపరితల ఓసి 5 ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు.గని కార్మికుల రక్షణే ధ్యేయంగా విద్యుత్ ప్రమా దాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు, సిబ్బం దికి తగు సూచనలు చేయనున్నారు.ఈ కార్యక్రమములో ఏరియా ఇంజనీర్ రామ మోహన రావు, ఓసి. 5ప్రాజెక్ట్ ఇంజనీర్రమేష్,స్టాటుటరి మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్,గాదె రఘునాథ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన JSR



**చిగురుమామిడి ఏప్రిల్ 06 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం అరకాలపల్లి గ్రామంలో ఇందుర్తి పాల సంఘం మొదటి ఛైర్మెన్,అలాగే మాజీ విఆర్ఓ గాదె బాల్ రెడ్డి,ఇటీవల మరణించగా,వారి కుమారుడైన గాదె రఘునాథ రెడ్డి గారిని(జర్నలిస్టు)బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు(జీూ=) పరామర్శించారు.వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు.

# కులం పేరుతో దూషిస్తే జైలు గోడలు లెక్కపెట్టాల్సిందే: నిందితుడికి ఏడాది శిక్ష

**● కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డ నిందితునికి 1 సంవత్సరం జైలు శిక్ష బాధితుడికి న్యాయం ● నేరం చేసిన వారు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం ● కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన రామారెడ్డి పోలీసులను జిల్లా ఎస్పీ,యం. రాజేష్ చంద్ర, అభినందించారు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం, ఉప్పల్వాయి గ్రామానికి చెందిన కొత్తోల్ల అనిల్, 2021 జనవరి 26 న రాత్రి సుమారు 8 గంటల సమయంలో,తన స్నేహితులతో కలిసి గ్రామంలోని చిన్న హాస్టల్ సమీపంలోని రోడ్డుపై కల్వర్ట్ పై కూర్చొని మాట్లాడుకుంటూ ఉన్నాడు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన ఎం డి రఫీ తన బైక్‌పై అక్కడికి వచ్చి, గ్రామ సర్పంచ్ కొత్తోల్ల గంగారం కు ఫోన్ నెంబర్ అడగగా, ఫిర్యాదుదారుడు సర్పంచ్ ఫోన్ నెంబర్ తెలిపాడు. అయితే, నిందితుడు నెంబర్ తప్పుగా డయల్ చేసి, ఆగ్రహంతో ఫిర్యాదుదారుని కులం పేరుతో దూషిస్తూ అసభ్య పదజాలంతో తిట్టాడు. అదేవిధంగా, ఫిర్యాదుదారుపై అకారణంగా చేతులతో దాడి చేశాడు. ఈ ఘటనలో ఫిర్యాదు దారుని కులం పేరుతో దూషించి, శారీరకంగా దాడి చేసినందుకు ఫిర్యాదుదారుడు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో 2021 జనవరి 30 నాడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి విషయములో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మరియు ఇతర సాక్షులను విచారించి,సరైన ఆధారాలు సేకరించి నిందితుడు ఎం.డి. రఫీ ను అరెస్ట్ చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు.కేసులో సాక్ష్యా ధారాలు పరిశీలించిన అనంతరం, నిందితుడు కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు నేరం రుజువవడంతో, నిజామాబాద్‌లోని రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్సీ ఎస్టీ కోర్ట్ శ్రీ టి. శ్రీనివాస్ నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 2,700/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ ఆర్. దయాకర్ గౌడ్ గారిని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి రామారెడ్డి ఎస్‌హెచ్ఓ కె. రాజు, డీఎస్పీ ఎం. సోమనాథం, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ పి. రాజశేఖర్, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, అలాగే కోర్టు లైజన్ అధికారులైన ఏఎస ౦ఐ రాజేశ్వర్, శ్రీనివాస్ మరియు సీడీఓ ఆర్. సాయి లు గార్లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారు.



# బోయిన్ పల్లిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బోయిన్ పల్లి ఏప్రిల్ 06 (జనంసాక్షి)**

బోయినపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశు రామ్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు, అంత్యోదయ సిద్ధాంతంతో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గం దేశానికి ప్రేరణగా నిలిచిందన్నారు. బీజేపీ దేశభక్తి, జాతీయత, సేవా తత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని పేర్కొన్నారు.పార్టీ అభివృద్ధికి కృషి చేసిన పూర్వ, ప్రస్తుత కార్యకర్తలను స్మరించుకుంటూ, వారి కృషివల్లే మండలంలో పార్టీ బలపడిందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఊదరి నరసింహాచారి, మాజీ మండలాధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఎన్పీడీసీఎల్ ఏఈగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

**రుద్రంగి ఏప్రిల్ 06 (జనంసాక్షి)**

రుద్రంగి మండల నూతన ఎన్పీడీసీఎల్ ఏఈగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రుద్రంగి ఎన్పీడీసీఎల్ సిబ్బంది నూతన ఎఈ శ్రీనివాస్ ను సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి సన్మానించారు. గతంలో ఏఈగా ఇక్కడ విధులు నిర్వహించిన కుమారస్వామి లైన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తుండగా కోరుట్లలో విధులు నిర్వహించిన శ్రీనివాస్ రుద్రంగి ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామంలో లో- వోల్టేజ్, విద్యుత్ పోల్స్, లూజ్ వైర్లతో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సిబ్బందిలతో పాటు తదితరులు ఉన్నారు.





# అనాధాశ్రమంలో బియ్యం పంపిణీ

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 10 మందిని, సెకండ్ అడిషనల్ ×మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరచగా వారిలో 8 మందికి రూ.16 వేలు ఫైన్ వేయగా రెండోసారి దొరికిన ఇద్దరు వ్యక్తులకు 2000 రూపాయలు ఫైన్ వేస్తూ కమ్యూనిటీ సర్వీస్ లో భాగంగా అనాధాశ్రమంలో ఏవైనా వాళ్ళ అవసరాలకు ఉపయోగపడే వస్తువులను ఇవ్వమని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అమ్మ పరివర్ అనాధాశ్రమంలో సోమవారం 75 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. దానితోపాటు ×పండ్లు× కూడా ఇవ్వడం జరిగింది. సిఐ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని, వాహనం తాగి నడపరాదని, మైనర్లకు వాహనం ఇవ్వరాదని ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని తెలియజేయడం జరిగింది.

# బోధన్ పట్టణంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బోధన్, ఏప్రిల్ 6 ( జనంసాక్షి ) :**

భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర పార్టీ జెండా ఎగుర వేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ, 1951 భారతీయ జన సంఘ్ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ స్థాపించడం జరిగిందని, పండిత్ దీన్ దయాల్ పార్టీలో ముఖ్యులుగా ఉంటూ తర్వాత అటల్ బిహారీ వాజ్ పాయ్ అధ్యక్షుడిగా పార్టీని ముందుకు నడిపారన్నారు. 1980లో భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగింది కావున నేటికి ఎంతోమంది త్యాగదనులు పార్టీ బలోపేతానికి కృషిచేసి నేటికి 46 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో సీనియర్ నాయకులు రంగారావు చేతుల మీదుగా బిజెపి జెండా ఎగురవేశారు. అనంతరం పార్టీ శ్రేణులు స్వీట్లు తినిపించుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు చేసుకున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుపరిపాలనగా ముందుకు సాగుతున్నందుకు, రక్షణ రంగంలో ఆర్థిక రంగంలో వ్యవసాయ రంగంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నందుకు దేశ ప్రధాని అయిన నరేంద్ర మోడీకి ఇందూరు జిల్లా అభివృద్ధి దిశగా నడుపుతున్నందుకు ఎంపీ ధర్మపురి అరవింద్ లకు బోధన్ పట్టణ శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈవి రంగారావు,మాజీ పట్టణ అధ్యక్షులు కోలిపాక బాలరాజు, ,ప్రధాన కార్యదర్శులు మిర్జాపూర్ అరవింద్, పవన్ కుమార్, కార్యదర్శి స్వప్నిల్, బిజెపి నాయకులు, హనుమాన్లు చారి, గుంత గంగాధర్, సింది విజయ్, పేర్క వెంకటేష్, కిరణ్, రాజు, అనిల్, శ్రీకాంత్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, వినోద్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# మీ క్షణికానందం.. మరో కుటుంబానికి తీరని శోకం కావొద్దు: ఎస్పీ రాజేష్ చంద్ర

**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కోర్టు శిక్షలు జిల్లాలో 30 మంది పట్టుబడగా ఐదుగురికి జైలు శిక్ష మరియు జరిమానాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనంసాక్షి)** రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు తప్పదని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోందని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 30 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరికి న్యాయస్థానం మొత్తం రూ. 31,600 జరిమానా విధించడంతో పాటు, ఐదుగురు మందికి మూడు రోజుల చొప్పున జైలు శిక్ష మరియు జరిమానా విధించినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. క్షణికానందం కోసం మద్యం సేవించి ఒకరి ప్రాణాన్ని తీస్తుంది, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి తమ ప్రాణా లతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు.









## హసకొత్తూరు లో వైద్య శిబిరం

**కమ్మర్పల్లి ఏప్రిల్ 06(జనంసాక్షి)**

మండలంలోని హసకొత్తర్ గ్రామంలో సోమవారం రోజున చౌట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్టు గ్రామ సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ స్పందన పాల్గొని సుమారు 76 మంది ప్రజలకు బిపి,షుగర్ ఇతర సమస్యల గురించి పరీక్షించి తగిన మందులు ఇవ్వడం జరిగింది.వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు మందులు ఇవ్వడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్,ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్,ఏఎన్ఎం లు సుజాత, మమత,పాలకవర్గ సభ్యులు నర్సయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బంగ్లా లింబాద్రి,ఆశాలు కల్పన, సుజాత,లావణ్య, మాజీ సర్పంచ్ చిటికెసి గంగాధర్,పడల మల్లేష్,మంగ శ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనంసాక్షి)**

గురువారం జరిగిన అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కమిటీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులుగా బత్తుల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, సంయుక్త కార్యదర్శిగా భార్గవ్ చంద్ర భూపాల్, కోశాధికారిగా విఠల్ రావు, లైబ్రరీ సెక్రటరీగా దేవేందర్ గౌడ్, క్రీడల కార్యదర్శిగా యాదగిరి,మహిళా విభాగం ప్రతినిధిగా షబానా బేగం, కార్యవర్గ సభ్యులుగా గంగరాజు, సింజిత్, షేక్ ఇర్ఫాన్ హుస్సేన్, ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం లో జిల్లా జడ్జి వరప్రసాద్, డిఎల్ఎస్ఏ సెక్రటరీ నాగరాణి,సీనియర్ సివిల్ జడ్జి సుమలత, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, సీనియర్ న్యాయవాదులు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని.. మాల మహానాడు క్యాలెండర్ ఆవిష్కరణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**




స్థానిక గోదావరిఖని మాల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం కోసం పోస్టర్ ఆవిష్కరణ, బైక్ ర్యాలీ, భారీగా ఊరేగింపు కార్యక్రమం, భాస్కర్ రావు భవన్లో సమావేశం నిర్వహించారు. మాలెం మధు అధ్యక్షతన, జనరల్ సెక్రెటరీ మర్రి ఐలయ్య, కార్పొరేటర్లు, మాలసంఘ పెద్దల ఆధ్వర్యంలో కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమమునికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లులు నీలకంటి రాము, దొంతశ్రీనివాస్, దాసరివిజయ్, ఎలుకలపల్లి సర్పంచ్ ఎరుకల ఒజి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూ 14న జరగబోయే భారీ ర్యాలీలో మాలలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రేంజర్ల రాజేష్,మందాల భాస్కర్, డానియల్, రాహుల్ తదితరులు పాల్గొననున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. పెద్దపల్లి ఎంప్లాయిస్ అసోసియేషన్ టీం జనరల్ సెక్రటరీ అందుగుల రాజేశం, కోశాధికారి నంది నరేష్, జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు,మాల సంఘం సలహాదారులు దేవా వెంకటేశం,మాల పత్రిక ప్రతినిధి కడమండ శ్రీహరి, ముఖ్యసలహాదారులు పిట్టల వెంకటి,ట్రెజరర్ ఎరుకల లింగమూర్తి , బొమ్మక వెంకటేశ్వర్లు, దాసరి రామస్వామి,దాసరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో అటల్ టింకరింగ్ 2026 ఎక్స్పో ఘనంగా నిర్వహణ

**బోయినపల్లి ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

తెలంగాణ మోడల్ స్కూల్ బోయినపల్లిలో కోడింగ్ యంత్రా లెర్నింగ్ సొల్యూషన్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ 2026 ఎక్స్పో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సుమారు 40 ప్రాజెక్టులు, నిత్య జీవితంలో ఉపయోగపడే సైన్స్ ఆధారిత ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ శ్రావణ్ కుమార్ హాజరై, విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన అబ్స్టకిల్ అవాయిడింగ్ రోబో, క్లాస్ రూమ్ డిస్టర్బెన్స్ మానిటరింగ్ సిస్టమ్, ఆల్కహాల్ డిటెక్షన్ అండ్ ఇంజిన్ లాకింగ్ సిస్టమ్ ఫర్ వెహికల్స్ వంటి ప్రాజెక్టులు అత్యంత ప్రతిభను ప్రతిబింబిస్తున్నాయని అభినందించారు. ఇంకా విద్యార్థులు ఇలాంటి సృజనాత్మక ఆవిష్కరణలు మరింతగా చేయాలని, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్చార్జి గొళ్ళె శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులకు పాఠశాల ప్రిన్సిపాల్ ఏరువ రఘునాథ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.





## 1180 ఎకరాలలో పంటనష్టం

### ప్రాథమిక అంచనాలో మండల వ్యవసాయ అధికారి వెల్లడి

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 06 (జనంసాక్షి):**

సిరికొండ మండలంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం వడగండ్లు పడడంతో భారీగా వరి పంటకు నష్టం వాటిల్లిందని సుమారుగా 1180 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచన వేసినట్లు మండల వ్యవసాయ అధికారి నర్సయ్య తెలిపారు. సోమవారం మండలంలోని తాటిపల్లి, చీమన్ పల్లి, పంది మడుగు, కొండూరు, పెద్ద వాల్గోట్ గ్రామాలలో పంట నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. పంట నష్టాన్ని రైతు వారిగా పరిశీలించిన అనంతరం నివేదికను పై అధికారులకు పంపించి రైతులకు నష్టపరిహారం అందేలా సహకారం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్, తాటిపల్లి సర్పంచ్ షీలా, ఉపసర్పంచ్ దేవేందర్,చీమన్ పల్లి సర్పంచ్ నర్సయ్య ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



**మంథని, (జనంసాక్షి) :**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ , రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంథని మండల, పట్టణ అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ - సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడంతో పాటు బిజెపి కార్యకర్తలతో మంథని పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఎడ్ల సాగర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రేపాక శంకర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎల్కా సదానందం, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కరెంగుల రాజశేఖర్, మహిళా మోర్చ అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక, మండల ఉపాధ్యక్షుడు ఎల్లవేన సమ్మయ్య, పట్టణ మాజీ అధ్యక్షులు ఎడ్ల సదాశివ్, బూడిద తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, చిలువేరు సతీష్, నారమల్ల కృష్ణ, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నరమల్ల విజయ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సాదుల సురేష్, సీనియర్ నాయకులు విష్ణు,మంచిడి శ్రీదర్, నరాల ఆనందు, రమేశ్, గట్టు కేషన్, పావని తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపి కొనుగోలు కేంద్రంకు స్థలం కోసం ప్రజావాణి లో ఫిర్యాదు

**మల్యాల ఏప్రిల్ 6 (జనంసాక్షి)**





లంబాడిపల్లె గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రంకు స్థలం కేటాయించాలని మై విలేజ్ షో ఫెమ్ గంగవ్వ గ్రామస్తులతో కలిసి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. గంగవ్వ మాట్లాడుతూ ఊరిలో వడ్ల కొనుగోలు కేంద్రం లేకపోవడంతో పండించిన పంటను ఎక్కడ పోయాలో తెలియక రైతులు అవస్థలు పడుతున్నారని, తాత్కాలికంగా కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటున్నామని, కొనుగోలు కేంద్రం ఏర్పాటయితే మహిళా సంఘాలు సభ్యులకు ఉపాధి దొరికి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని,ప్రభుత్వం స్థలం కేటాయిస్తే ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థిక భారం పడకుండా మా గ్రామ రైతులు రైతు మిత్ర సంఘాలు కుల సంఘాల సహకారంతో స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి చేసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఎమ్మార్వో వసంత,సర్పంచ్ మరాఠీ సంధ్యారాణి, గంగారెడ్డి,శ్రీనివాస్ రైతులు పాల్గొనారు.

## వీణవంక ప్రభుత్వ కార్యాలకు వెళ్లే ప్రజలకు సీసీ బెంచీల వితరణ:ఆలయ ఫౌండేషన్

**వీణవంక ఏప్రిల్ 6 (జనంసాక్షి) :**



వీణవంక మండల ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళే మండల ప్రజల సౌకర్యార్థం కోసం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ బెంచీలు అందజేశారు. వీణవంక తహసీల్దార్ కార్యాలయం,మండల పరిషత్. కార్యాలయంలో ఒక్కొక్కటి చొప్పున సీసీ బెంచీలు అందజేసినట్లు ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ తెలియజేశారు.ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు పలు రకాల సేవలు అందిస్తున్నట్లు ఈ సందర్భం గా గుణసాగర్ తెలిపారు.ఈ కార్య క్రమంలో తహసీల్దార్ రాజమల్లు, నాయకులు అందె కుమార్, పల్లెబోయిన రాజ్ కుమార్ యాదవ్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ❍ సుందరగిరిలో బ్యాంకు ఖాతాలను ప్రారంభించిన మేనేజర్ దర్శన్ కుమార్..
- ❍ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు..

**చిగురుమామిడి ఏప్రిల్ 06(జనంసాక్షి):** మండలంలోని సుందరగిరి గ్రామంలో త్వరలోనే ప్రారంభం కాబోయే ఇండియన్ బ్యాంక్ సేవలను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు తెలిపారు. సోమవారం ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దర్శన్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఖాతాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుందరగిరి పరిసర గ్రామాల ప్రజల ఎన్నో రోజుల ఆకాంక్ష అయిన ఇండియన్ బ్యాంక్ సేవలు అందుబాటులోకీ వస్తున్నాయని తెలిపారు. సుందరగిరిలో జాతీయ బ్యాంక్ అయినటువంటి ఇండియన్ బ్యాంక్ ఏర్పాటు కావడం సంతోషించదగ్గ విషయం అని చెప్పారు.ఇండియన్ బ్యాంక్ సేవలను వినయోగించుకోవడానికి అందరు బ్యాంకులో తమ ఖాతాలను ఓపెన్ చేసుకుని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ ఖాతాలను ఓపెన్ చేసి బ్యాంకు నుంచి వచ్చే అన్ని వెసులుబాటులను పొందాలని,ముఖ్యంగా మహిళ సంఘాల గ్రూప్ సభ్యులు మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మనం ముంగిట్లోకే రావడం చాలా సంతోషంగా ఉందని,ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ని గ్రామ ప్రజల తరపున సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్,చిగురుమామిడి మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,నవాబుపేట ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యురాలు మంతెన ప్రియాంక మహేందర్,పాల కేంద్రం అధ్యక్షుడు పిట్టల తిరుపతి,పాల కేంద్రం డైరెక్టర్లు రమేష్,పేసరి శ్రీనివాస్,గోగురి రాజిరెడ్డి,మెడబోయిన ప్రశాంత్, శ్రీను,ఇండియన్ బ్యాంకు ఉద్యోగులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







## సర్వే కోసం చలాన్స్ కట్టిన సర్వే చేయడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనంసాక్షి)**
సర్వే చేయాలని రెండుసార్లు మీ సేవలో చలాన్స్ కట్టడం జరిగిందని, సర్వేయర్ వచ్చి సర్వే చేయడం లేదని జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేసిన భవాని పేట గ్రామానికి చెందిన గంగని చిన్న నర్సింలు. ఈ సందర్భంగా గంగాని చిన్న నర్సింలు మాట్లాడుతూ మా యొక్క సర్వేనెంబర్ 841/23 లో 2 ఎకరాల 37 గుంటల భూమి ఉందని, సర్వే చేయాలని రెండు సార్లు మీ సేవలో చలాన్ కట్టి పాల్వంచ ఎమ్మార్వో కార్యాలయం లో ఇవ్వడం జరిగిందని, చలాన్స్ కట్టి నాలుగైదు నెలలు అవుతుందని, సర్వేయర్ మాభూమి వద్దకు వచ్చి వెళ్లిపోవడం జరిగింది గాని, మాభూమిలో సర్వే చేయడం లేదని ఇటి విషయం పైన సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు నా భూమిలో సర్వే చేయించాలని కోరుతున్నాను అన్నారు.



## నారాయణపూర్ పాఠశాలలో ఏక్ భారత్ వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 06, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి శాఖ నిర్దేశించిన కార్యక్రమమైన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా హర్యానా రాష్ట్రానికి సంబంధించిన హర్యానా భాష, సంస్కృతి, సాంప్రదాయాల వేడుకలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు హర్యానా భాషను మాట్లాడడం, హర్యానాకు సంబంధించిన చిత్రలేఖనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకునూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమం చాలా మంచిదని ఇలాంటి కార్యక్రమాల ద్వారా భారతదేశంలోని విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు విద్యార్థులు భావి జీవితంలో భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రదర్శించడానికి అఖండ భారత ప్రతిష్టను పెంచడానికి ఉపయోగపడుతుందని తెలపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, ప్రశాంత్, బాండారి బాల్‌రెడ్డి, రామచంద్రరావులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతుంది



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 06, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమాన్ని చేపడుతుందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేరా బేగం అన్నారు.
ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామంలో సోమవారం ఐదు లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మామిళ్ళ కిషన్‌తో కలిసి భూమి చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సాబేరా బేగం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మరో ఐదు లక్షలు బోరు మోటర్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అగ్రహారం గ్రామాన్ని ఐదు సంవత్సరాల్లో సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్దిలో ముందుంచుతామన్నారు. అగ్రహారం గ్రామాన్ని సందర్శించడానికి వచ్చిన సందర్భంగా గ్రామస్థులు, సర్పంచ్ కిషన్ 24 గంటల విద్యుత్తు సరఫరా గురించి అడిగినారని ఎన్పీడిసిఎల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు దొమ్మాటి నర్సయ్య, బాపురెడ్డి, నాయకులు బండారి బాల్ రెడ్డి, నంది కిషన్, మూర్తి వెంకటేష్, వంగ శ్రీకాంత్ రెడ్డి, కోనేటి పోచయ్య, వార్డు సభ్యులు రేణుక, కవిత, రేఖ, కనకయ్య, ఎల్లం, నరేష్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులు పూర్తి చేయండి

❍ చొప్పదండి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ఎంపీ,పీఎంపీ అసోసియేషన్ నూతన కమిటీ

**రామడుగు(జనంసాక్షి):**
చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యంను రామడుగు మండల్ ఆర్ఎంపీ,పీఎంపీ అసోసియేషన్ నూతన కమిటీ,సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పెండింగ్‌లో ఉన్న పనుల కోసం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావుపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి, ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడు మిట్టపెల్లి బాబ్జి,గౌరవ అధ్యక్షులు అలువాల సత్యనారాయణ, లక్ష్మణ్ గౌడ్, ప్రధానకార్యదర్శి రమణ, కోశాధికారి నాగరాజు, నూతన కమిటీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బిటి రణదివే 36వ వర్ధంతి

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 06 (జనంసాక్షి) :**
భారత కార్మిక వర్గ ఉద్యమ దిగ్గజం, సీఐటీయూ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, ప్రముఖ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త కామ్రేడ్ బి.టి. రణదివే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ-2 యూనియన్ కార్యాలయంలో బి.టి. రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేస్తూ, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై బి.టి.ఆర్ చూపిన బాటలో పోరాడాలని పిలుపునిచ్చారు. నేడు మారుతున్న కాలంలో కార్మిక చట్టాల సవరణలను అడ్డుకుని, కార్మికుల వేతనాలు, హక్కుల కోసం ఐక్యంగా ఉండాలని, బిటీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భూమయ్య, లక్ష్మి రాజం, వినేష్, ఇ.శివకుమార్, సారంగం, శ్రవణ్ కుమార్, శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కల్దుర్కి గ్రామంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బోధన్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :**
మండలంలోని కల్దుర్కి గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల బిజెపి అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్, ఉపాధ్యక్షులు సాయిలు బండారుపల్లి, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, న్యాలం శ్రీనివాస్, సిరిగిరి అశోక్, గంగా కిషన్, ఆలూరి అశోక్ పటేల్, చాందు, మహేష్ కులకర్ణి, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రాజన్న, ఉప సర్పంచ్ జ్యోతిశంకర్, వార్డ్ మెంబర్లు యోగిత, భావన, అనిత, రామ్, మహేష్‌లతో పాటు బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్‌లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



**హుజూరాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని సోమ వారం హుజూరాబాద్లో బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా బీజేపీ నాయకులు తమ ఇండ్లపై బీజేపీ జెండాను ఎగుర వేశారు. స్వీట్లు పంపిణి చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... దేశంలో అతిపెద్ద జాతీయ పార్టీ బీజేపీ అని, బీజేపీ ప్రభుత్వం ఎల్లవేళలా దేశం కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎరగడం ఖాయమన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## జెండాను ఆవిష్కరించిన కోడె రమేష్..



**గంభీరావుపేట ఏప్రిల్ 06(జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం ఓడ రమేష్ మాట్లాడుతూ మనం గర్వంగా జరుపుకుంటున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఎంతో విశిష్టమైన రోజు. దేశ సేవ, జాతీయత, అభివృద్ధి అనే మహత్తర లక్ష్యాలతో స్థాపించబడిన ఈ పార్టీ, కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతీకగా నిలిచింది. బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు? ఇది ఒక ఆలోచన, ఒక సిద్ధాంతం, దేశాభివృద్ధికి అంకితమైన ఒక ఉద్యమం. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 'అంత్యోదయ' సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తూ, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలతో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోంది.మనందరం కూడా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రామస్థాయిలో నుంచి దేశ స్థాయికి వరకు సేవా భావంతో పనిచేయాలి. ప్రతి కార్యకర్త పార్టీ బలం, ప్రతి ఓటు దేశ భవిష్యత్తు.దేశ అభివృద్ధి కోసం, సమాజ సేవ కోసం, బీజేపీ విజయానికి మన వంతు కృషి చేద్దాం.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ మండల పదాధికారులు విగ్నేష్ గౌడ్ నరసింహులు ఎల్లెందర్ సర్పంచ్ లు పొన్నాల మహేష్ బండ సుకన్య నాయకులు పత్తి స్వామి గంట అశోక్ డాక్టర్ సత్యనారాయణ కృష్ణ కాంత్ యాదవ్ రవీందర్ నాయక్ దేవేందర్ యాదవ్ దేవరాజు మల్లేష్ గౌడ్ శంకర్ శ్రీనివాస్ నరేష్ శ్రీనివాస్ అనిల్ రాజేష్ నవీన్ తిరుపతి దేవేందర్ నాయక్ ఎల్లం నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదగా చెక్కులు అందుకున్న ట్రాన్స్ జెండర్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లాకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పునరావాస పథకం కింద 2 యూనిట్లను ట్రాన్స్జెండర్ లకు మంజూరు చేయడం జరిగింది. సోమవారం కలెక్టర్ శ్రీ.ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా రూ.75000/- చెక్కులను ఇద్దరు ట్రాన్స్జెండర్ లకు పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం అందించే ఈ సహాయం తమకు ఎంతో బలం చేకూరిందని ట్రాన్స్జెండర్ వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఏ.ప్రమీల మరియు సూపరింటెండెంట్ అరుణ్, భాస్కర్, పాల్గొన్నారు.






## ఇప్పపెల్లి గ్రామంలో ఫారెస్ట్ సరిహద్దులు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన సర్పంచి సాంబ నవీన్

**కథలాపూర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామ సర్పంచి పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ కు మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి కి మరియు మండల తహసిల్దార్ కి ఇప్పపెల్లి గ్రామ భూముల రక్షణ కోసం రెవిన్యూ సరిహద్దులు ఫారెస్ట్ సరిహద్దులు ఏర్పరచాలని ప్రక్క గ్రామాల వారు ఆక్రమించుకున్న రెవెన్యూ మరియు ఫారెస్ట్ భూములను తిరిగి ఇప్ప పెల్లి గ్రామానికి అప్పగించాలని ఇప్పపెల్లి గ్రామ ప్రజలు, సర్పంచ్, ఉపసర్పంచ్, జగిత్యాల జిల్లా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, వార్డు సభ్యులు అందరు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

# వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటల పరిశీలన

○ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి

○భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 06 (జనంసాక్షి ):**
శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం వడగండ్లతో ఆరుగాలం కష్టపడి పండించిన వరి మొత్తం నేల రాలిపోయింది.సోమవారం డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో సుమారు 500 ఎకరాలకు పైగా వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న వరి పంటలను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఒక ఎకరాకు 50 వేల రూపాయలు అందజేయాలని, రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షంతో నేలమట్టమైందని,కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన ఇన్సూరెన్స్ పథకాన్ని రైతులకు వర్తింపజేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఇప్పటికి నష్టపోయిన పంటలను పరిశీలించకపోవడం సిగ్గుచేటు, ప్రజలతోనీ ఎన్నికైన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని, హైదరాబాదులో విలాసవంతమైన జీవితం గడపకూడదని ఈ సందర్భంగా దినేష్ మండిపడ్డారు.చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ గవర్నమెంట్



రైతులను నట్టేట ముంచుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వ్యవసాయ అధికారులతోని అంచనా వేయించి నష్టపోయిన రైతన్నకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.డిచ్ పల్లి మండలం తోపాటు ధర్పల్లి మండలం రామడుగు, ఇతర గ్రామాలలో కూడా అధిక శాతం వరి పంట నష్టం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిచ్ పల్లి మండల అధ్యక్షుడు చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్ రెడ్డి, యానంపల్లి సర్పంచ్ భాస్కర్, సర్పంచ్ లు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చౌకి లక్ష్మణ్, రమణ, రవి నాయక్ ,పరుశురాం, సుద్దపల్లి, సాంపల్లి, సుద్దపల్లి తండా,సాంపల్లి తండా వివిధ గ్రామస్తుల రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధం

**మల్లాపూర్, ఏప్రిల్ 06(జనంసాక్షి)**
మల్లాపూర్ మేజర్ పంచాయతీ పాలక వర్గం గ్రామం లో ప్లాస్టిక్ వాడకాన్ని పర్యావరణ నిషేధించింది. అన్ని కిరాణా షాపు లు ఇతర దుకాణదారులకు పాలకవర్గం వెళ్లి ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించారు.ఈ సందర్బంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలలో అవగాహన పెంచడం ద్వారా ప్లాస్టిక్ రహిత గ్రామాలను రూపొందించవచ్చు. ఈ దిశగా పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి అని 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు, కప్పులు, ప్లేట్లు, స్ట్రాలు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లపై నిషేధం విధించామని, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా కాగితం, జూట్, మరియు బట్ట సంచులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు ఉప సర్పంచ్ సోమ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్,భూక్యా శేఖర్, అల్లె చంద్రయ్య, కదుర్క రాజేందర్, కాషవత్తుల గంగా రెడ్డి అరికుప్పల రాజం, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సర్పంచ్ ఆంజనేయులు



**ముస్తాబాద్ ఏప్రిల్ 6 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం చికోడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బొమ్మిన అంజనేయులు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకొని గృహప్రవేశం నిర్వహించడం జరిగింది. ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికి ప్రత్యేకతలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

**మంథని, (జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని సావిత్రి భాయి పూలే కాలనీ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోనాల నరేందర్ తల్లి శ్యామల మరణించగా వారి పార్థీవదేహాని కి సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నివాళులు అర్పించి, వారి కుటుంబ పరామర్శించారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన ఆర్.రాధ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అంతర్గాం మండలం విస్సంపేట గ్రామానికి చెందిన పి కిట్టయ్య తాము బర్రెలు కాసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



కూడా సామాజిక మాధ్యమాల్లో పెద్ద సమస్యలుగా మారుతున్నాయని, రాజకీయ కారణాలతో అవి మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంచిర్యాల జిల్లాలో విద్యార్థులు బయట ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైనప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలపై విమర్శలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వంటలో ఉపయోగించే కూరగాయలు, గుడ్లు, మాంసం వంటి పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయాలని, వంట విధానం, పదార్థాల నాణ్యతపై వంట మనుషులు అత్యంత జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మాంసాహార వంటకాలు మరింత శ్రద్ధతో తయారు చేయాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా గోర్లు వంటి అంశాలపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు.వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున, వంట ప్రక్రియలో ద్విగుణిత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచి, చెల్లింపులు సమయానికి చేస్తున్నందున, నిర్ణయించిన మెనూను ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం పాటించాలని, అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఒకే సాధారణ మెనూను అమలు చేయాలని ఆదేశించారు.గత ఏడాది ముత్తారం కేజీబీవీలో జరిగిన ఆహార విషబాధ ఘటన పునరావృతం కాకుండా, ప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలని వంట మనుషులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ టీజీఎన్పీడీసీఎల్ కార్యాలయం ముట్టడి

**పెద్దపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్, అన్ మ్యాన్, పీస్ రేటు మీటర్ రీడర్స్ జెయింట్ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ టీజీఎన్పీడీసిఎల్ కార్యాలయం ముట్టడికి తరలిరావాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.డిమాండ్ల సాధనకు ఆర్టిజన్, అన్ మ్యాన్, పీస్ రేట్, మీటర్ రీడింగ్ కార్మికులు కదం తొక్కాలని విజ్ఞప్తి చేశారు.



## గ్రామీణ మహిళల కోసం మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమం

**పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** పెద్దపల్లి లోని ఆర్ ఎస్ ఈ టి ఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్)ఆధ్వర్యంలో సోమవారం గ్రామీణ మహిళల కోసం మగ్గం వర్క్ శిక్షణ బ్యాచ్ ప్రారంభించబడింది. ఈ శిక్షణలో మొత్తం 35 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కాలాందిని హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనంగా అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రమణ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ సూచించారు. మగ్గం వర్క్ శిక్షణ ద్వారా మహిళలకు ఇంటి వద్ద నుండే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఆర్ ఎస్ ఈ టి ఐ పెద్దపల్లి డైరెక్టర్ పరిషా రాకేష్ మాట్లాడుతూ ఈ శిక్షణలో మగ్గం వర్క్‌తో పాటు ఈడిపి క్లాసులు కూడా నిర్వహించబడతాయని, తద్వారా మహిళలు స్వయం ఉపాధి ప్రారంభించేందుకు అవసరమైన పూర్తి మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.



## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఫుడ్ సేఫ్టీ డే

**- సరైన ఆహారం ను సమయానికి తీసుకోవడం తో ఆరోగ్యంగా ఉంటారు**

**- డాక్టర్ కే ప్రమోద్ కుమార్. (జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి)**

**పెద్దపల్లి,ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం నిర్వహించు చున్న ఫుడ్ సేఫ్టీ డే ను పురస్కరించుకొని ఈట్ రైట్ ( సరైన ఆహారం)అవగాహన వాక్ థాన్ కార్యక్రమం ను ఐ టి ఐ మైదానం నుండి జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు వివిధ కార్యక్రమాల ద్వారా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించు చున్నాము. అందులో భాగంగా ఈ రోజు ఫుడ్ సేఫ్టీ డే, నిర్వహించుకున్నాం అని అన్నారు. అలాగే ఈ రోజు ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా, హాస్టల్ లలో వుండే ఫుడ్ హ్యాండ్లర్స్ కు శిక్షణ, సంబంధిత శాఖ ద్వారా హోటల్ ల తనకి నిర్వహిస్తాం అని అన్నారు.సరైన ఆహారం ను ,సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి అని అన్నారు. జ ఖరీదు అయిన పండ్లు యే తినాలి అని ఏమి లేదు, ఆ యా సీజన్ లో లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయి అన్నారు. సరియైన ఆహారం తీసుకోవడం, రోజు 30 నిముషములు కనీస వ్యాయామం లేదా నడవడం చాలా మంచిది దీని వలన అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్, ఊబకాయం, పోషకాహార లోపం, రక్త హీనత ల నుండి కాపాడు కోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్, లయన్స్ క్లబ్ సభ్యులు బోడ కుంట రామకృష్ణ, మీచాల సత్య నారాయణ, రేకులపల్లి శశాంక్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు, కొట్టె లక్ష్మయ్య, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ సంయుక్త, పి ఎచ్ సి రాఘవపూర్,పి ఎచ్ సి రాగినేడు, యు పి ఎచ్ సిపెద్దపల్లి ఎ ఎన్ ఎమ్ లు, ఆశలు, ఇతర వైద్య సిబ్బంది, కస్తూరిబా, మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




## జన గణన -2027లో భాగంగా గ్రామ సందర్శన

**సుల్తానాబాద్,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామంలో, జన గణన--2027 కార్యక్రమం సందర్భంగా సోమవారం ఎంపిడిఓ సెన్సస్ టెక్నికల్ అసిస్టెంట్ గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా హౌస్ లిస్టింగ్ నిర్వహణపై గ్రామస్థులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి అధ్యక్షతన జరగగా, ఎంపిడిఓ దివ్యదర్శనరావునుశాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్‌బాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని యువజన కాంగ్రెస్ జిలా ఉపాధ్యాక్షుడు ఇరికి మహేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... మంథని అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే పుట్ట విషం చిమ్ముతున్నాడని అన్నారు. యూత్ కాంగ్రెస్, రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ అమలులో ముందుకు పోతుంటే ఓర్వలేకే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ విధ్వంసం చేసి 8.46 లక్షల కోట్ల అప్పు చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఒక్కొక్క వ్యక్తిపై 2.4 లక్షల అప్పు ఉందని, ఈ ఘనత భారత రాష్ట్ర సమితికే దక్కుతుందన్నారు. ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట గుర్తురెగాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు భరోసా, 500 బోనస్ తోపాటు మరొక తొమ్మిది నూతన పథకాలను అమలు చేయపోతున్నారని తెలిపారు. ఇందిరామరాజ్యం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఈ రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో ప్రజలు ఉప ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో కారుకు వాతపెట్టిన బుద్ధి రావడం లేదన్నారు. ప్రజాక్షేత్రంలో రాబోయే ఎన్నికల్లో మరొకమారు మాజీ ఎమ్మెల్యేకి భంగపాటు తప్పదని ఆయన హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక అవార్డ్స్ సొంతం చేసుకున్న పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు తీసుకోనున్న సూపరిండెంట్,డాక్టర్ కే శ్రీధర్**



**పెద్దపల్లి,ఏప్రిల్ 06(జనంసాక్షి) :** నేడు హైదరాబాద్ లోవైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ చేతుల మీదుగా అవార్డ్స్ అందుకోనున్న జిల్లా సూపరిం డెంటంట్ డా, కొండా శ్రీధర్. మొదటి అవార్డ్ సూపరిండెంటంట్ కేటగిరి లో బెస్ట్ సూపరిండెంటంట్ ఉఅనస్థటిస్ట్, సివిల్ సర్జన్ రెండవ అవార్డ్ ఆరోగ్యశ్రీ కేసులలో స్టేట్ లో ప్రథమ స్థాయిలో నిలిచినందుకుమూడవ అవార్డ్ టి-హబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు చేసినందుకు జిల్లా సూపరిండెంటంట్ డా, కొండా శ్రీధర్ మంత్రి చేతుల మీదుగా అందుకొన్నారు.రేడియాలజీ డిపార్ట్మెంట్ తరపున ఎక్కువ స్కానింగ్స్ చేసినందుకు గాను డా. సంధ్యా రాణి అవార్డ్స్ అందుకోనున్నారు.

## అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ అందించాలి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

హెచ్.పి.వీ టీకా తీసుకునేలా మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలికల తల్లిదండ్రుల సమ్మతితోనే టీకా వేయడం జరుగుతుందని, టీకా అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాతే పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ సురక్షితమైందని, ఎటువంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన బాలికలందరికీ వ్యాక్సినేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల పెరుగుదలకు అవకాశం లేకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు.హెచ్.పి.వీ టీకా వల్ల కలిగే ప్రయోజనాలపై తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించి, అధిక సంఖ్యలో బాలికలు టీకా తీసుకునేలా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జడ్పీ సీఈవో నరేందర్, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.